RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక : 52 | బుధవారం 3. 6. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292



## తెలంగాణ మీ అయ్య జాగీరా?

- రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించా
- కబ్జా చేసినట్లు తేలితే నా ఫామ్ హౌస్ ప్రభుత్వానికే రాసిస్తా
- స్థానిక నేతలపై విరుచుకుపడ్డ ఏపీ డిప్యూటీ సీఎం పవన్
- సభకు అనుమతి నిరాకరించిన హైకోర్టు.. ఇంట్లోనే ప్రెస్ మీట్

తెలంగాణలో జనసేన కచ్చితంగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుండబద్దలు కొట్టారు. నవ నిర్మాణ సభకు హైకోర్టు అనుమతి నిరాకరించడంతో.. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలోనే ఆయన విలేకరులతో మాట్లాడారు. బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, ఆంధ్రా వారిని తిడుతూ ఇంకెన్నాళ్లు కాలక్షేపం చేస్తారని ఘాటుగా ప్రశ్నించారు. అంతకుముందు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

3



## ఇది ప్రజల జాగీరు.. మీ అయ్యది కాదు

- పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ముందుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్



## పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక!

రాష్ట్ర ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

ఎక్స్ వేదికగా ప్రత్యేక సందేశం



2

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్



**ఈ నెలలోనే విద్యా, అటవీ, పోలీస్ శాఖల్లో నోటిఫికేషన్లు**

**ఇప్పటికే 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**

**అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలకు విముక్తి చేస్తాం**

- విజన్-2047 లక్ష్యం దిశగా ముందడుగు
- ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు
- తొలి ఏడాదే రైతుల ఖాతాల్లో రూ. 22 వేల కోట్లు జమ
- మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు
- తెలంగాణలో రాచరికానికి, పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు
- పరేడ్ గ్రౌండ్స్ అవతరణ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు తీపి కబురు అందించారు. ఈ నెలలోనే విద్యా, అటవీ, పోలీసు శాఖల్లో భారీగా ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తామని ప్రకటించారు. పదేళ్ల రాచరిక పాలనకు చరమగీతం పాడి, ప్రజాకాంక్షల ప్రభుత్వంగా ఏర్పడిన తమ పాలనలో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం అత్యంత వైభవంగా జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. రైతులకు రుణ విముక్తి, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళల సాధికారత లక్ష్యంగా అడుగులు వేస్తూ.. విజన్-2047 దిశగా రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన ఉద్ఘాటించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



వివరాలు 2వ పేజీలో



3

## 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష

వారి ఉపాధికి తోడ్పాటు అందిస్తామన్న జైళ్లశాఖ డీజీ



## కాంగ్రెస్‌కు తిరుగు లేదు!

వచ్చే ఎన్నికల్లో మాకు ప్రత్యర్థులే లేరు

ధాన్యం కొనుగోళ్ల వైఫల్యం బీజేపీదే

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి..

పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ ▪ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

3






## ఆర్అండ్‌బీలో 222 ఇంజనీర్ పోస్టులు

- నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ
- జూన్ 18 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ
- ఆగస్టు 10 నుంచి రాత పరీక్షలు

## అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

- దశాబ్దాల పోరాటాలకు ప్రతీక మన రాష్ట్రం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ శివ ప్రతాప్
- ఐటీ, ఫార్మా రంగాల్లో మనకు అంతర్జాతీయ గుర్తింపు
- లోక్ భవన్ లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



## తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హోర్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!



4

## భారత్‌లో ఎబోలా టెన్షన్

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం




## మరో రికార్డు దిశగా మోడీ

- 7 రోజుల్లో నెహ్రూ రికార్డుకు బ్రేక్
- అత్యధిక కాలం ప్రధానిగా కొత్త చరిత్ర
- 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం
- చంద్రబాబు ప్రవేశపెట్టనున్న తీర్మానం
- 9 వేల రోజుల పాలనా నాయకత్వానికి చేరువైన మోడీ





## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ధర్మారం: జూన్ 02 (తెలంగాణ వాణి )**

ధర్మారం మండల వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో దురిశెట్టి శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేముల సుమలత, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ ఎల్ రూప్లానాయక్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దాగేటి రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, బారాస గద్దెపై పట్టణ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు, భారతీయ జనతా పార్టీ గద్దెపై మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీష్ రెడ్డి, వివిధ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద, వివిధ పార్టీ దిమ్మెలపై సర్పంచులు, నాయకులు జాతీయ పతాకం ఎగురవేసి మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ చలువతోనే నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని రాష్ట్ర హితం కోసం ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సేవకులుగా పనిచేస్తుందని అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. బారాస నాయకులు మాట్లాడుతూ ఉద్యమ తెలంగాణ నేడు ఉజ్వల తెలంగాణగా రూపుదిద్దుకుందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు సంక్షేమ పథకాలు పరిపాలన రంగాల్లో కొత్త రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 128 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

**ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి:జూన్,2 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ 128 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతూ తమ కుమార్తెల వివాహాలను ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోగలుగుతున్నాయని తెలిపారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 2:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

అమరవీరుల త్యాగఫలం , మహనీయుల నిరసనలు , నిరుద్యోగుల చైతన్యంతో భారతదేశంలో 29వ రాష్ట్రంగా జూన్ 2, 2014న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రానికి నేటికీ 12 వసంతాలు పూర్తి చేసుకుంది . ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట మండలంలోని గ్రామాలలో ప్రతి పాఠశాల ప్రాంగణంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు . అలాగే కాంగ్రెస్ పార్టీ ,బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించగా, గ్రామాలను పార్టీల అధ్యక్షులు ఘనంగా ఆయుర్వే వేడుకలను నిర్వహించుకున్నారు . ఈ సందర్భంగా గోపాల్పేట గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు శానిటైజర్ కిట్ లను అందజేశారు . అలాగే తాండూరు గ్రామంలో పరిశుద్ధ కార్మికులకు మాస్కులు ,బ్లౌజులు, నూనె బాటిలను అందజేశారు . నేడు వాడ వాడన ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించుకుని అమరవీరులను గుర్తు చేసుకొని నివాళులర్పించారు .

## భువనగిరి జాతీయ రహదారిపై యాక్సిడెంట్లో యువకుడి మృతి



**భువనగిరి జూన్: 02(తెలంగాణ వాణి విలేకరి)**

హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం రోజున మధ్యాహ్నం భువనగిరి బైపాస్ రోడ్డులో ఘటన జరిగింది. వలిగొండ మండలం ఏదుల గూడెం గ్రామానికి చెందిన నూకల రాహుల్ (20) గా గుర్తించారు. బైకును టిప్పర్ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గవర్నర్‌కు ప్రేమతో దివ్యాంగురాలి ప్రత్యేక కానుక

- ప్రతిభకు శారీరక పరిమితులు అడ్డుకాదు
- తెలంగాణ అవతరణ వేడుకల్లో భావోద్వేగ సన్నివేశం
- అనుకోని కానుక... గవర్నర్‌ను కదిలించిన అభిమానం
- అభినందించి,ఆశీస్సులు అందజేసిన గవర్నర్ దంపతులు

**హైదరాబాద్: జూన్ 02 (తెలంగాణ వాణి ప్రతినిది)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు లోక్ భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరుగుతున్న వేళ, అక్కడ చోటుచేసుకున్న ఓ హృద్యమైన ఘటన అందరి హృదయాలను తాకింది. అది ఓ దివ్యాంగురాలి అభిమానానికి, ఆత్మవిశ్వాసానికి, కళాప్రతిభకు ప్రతీకగా నిలిచిన అపురూప క్షణం. జీహెచ్ఎంసీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వైష్ణవి చిన్ననాటి నుంచే జీవిత సవాళ్లతో పోరాడుతోంది. అయితే శారీరక వైకల్యాన్ని ఆమె ఎన్నడూ తన కలలకు అడ్డంకిగా భావించలేదు. తన కాళ్లనే చేతులుగా మార్చుకుని చిత్రకళలో అసాధారణ నైపుణ్యాన్ని సాధించి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాపై ఉన్న అభిమానాన్ని ప్రత్యేకంగా వ్యక్తం చేయాలని వైష్ణవి నిర్ణయించుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ చిత్రపటాన్ని తన కాలి వేళ్లతో అద్భుతంగా చిత్రించింది. ఆ చిత్రాన్ని స్వయంగా గవర్నర్‌కు అందించాలన్న ఆమె కోరిక వేడుకల సందర్భంగా నెరవేరింది. గవర్నర్‌ను కలిసి తన కాలి వేళ్లతో గీసిన చిత్రాన్ని అందజేసిన వైష్ణవిని చూసి అక్కడున్న వారంతా భావోద్వేగానికి లోనయ్యారు. చిత్రాన్ని పరిశీలించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను అధిగమించి కళారంగంలో తనదైన ముద్ర వేస్తున్న వైష్ణవి సంకల్పాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా వైష్ణవిని ప్రత్యేకంగా సన్మానించి మెమెంటో, నగదు ప్రోత్సాహం అందజేశారు. ఆమెకు ఆశీస్సులు అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆ క్షణం కేవలం ఒక సన్మానం మాత్రమే కాదు. ప్రతిభకు శారీరక పరిమితులు అడ్డుకావని, సంకల్పం ముందు అవరోధాలు తలవంచుతాయని చాటిచెప్పిన స్ఫూర్తి దాయక సందేశం. గవర్నర్‌కు ప్రేమతో వైష్ణవి అందించిన ఆ చిత్రం కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు. ఒక దివ్యాంగురాలి హృదయంలోని గౌరవం, అభిమానం, కృతజ్ఞత, ఆత్మవిశ్వాసం కలిసిన అపురూప భావోద్వేగ కానుక.

## గోదావరి పుష్కర పనుల ప్రతిపాదనను వెంటనే సమర్పించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, జూన్ 02 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**



గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చేపట్టాల్సి ఉన్న పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్ష జరిపారు. దేవాదాయ, నీటి పారుదల శాఖల అధ్వర్యంలో సవరించిన ప్రతిపాదనలను బుధవారం లోగా పంపించాలని, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ద్వారా కూడా రెండు రోజుల్లో సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా త్రివేణి సంగమ ప్రాంతమైన కందకుర్తి ప్రాంతానికి పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైన చోట కల్వర్టులను నిర్మిస్తూ, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, పుష్కర ఘాట్లకు మెరుగులు దిద్దాలని సూచించారు. కందకుర్తి పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించాలని బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, డీ.ఆర్.ఓ బి.గీత, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో భవనంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**-జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన గడియారం శ్రీహరి**

**మంచిర్యాల,జూన్ 02 (తెలంగాణ వాణి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో మంగళవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేసుకుని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్,తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు యూసఫ్, రోశయ్య,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- నియోజకవర్గంలో మంత్రి వివేక్ అభివృద్ధి పనులు ఆదర్శనీయం
- క్యాతనపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు:వొడ్నాల శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, జూన్ 02 (తెలంగాణ వాణి):**



క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, ప్రజా సంఘాలు వివిధ వర్గాల ప్రజలు చేసిన ఉద్యమాలను గుర్తు చేశారు. తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని పేర్కొన్నారు.చెన్నూరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. రహదారుల నిర్మాణం, తాగునీటి సదుపాయాల మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, విద్యా,వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




## నేరెళ్ల పల్లి లో భూమి ఆక్రమణ ఆరోపణలు

- తహసిల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

**బాలానగర్ జూన్ 02(తెలంగాణ వాణి ప్రతినిది )**

బాలానగర్ మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపిస్తూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బాలానగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నంబర్ 42లో ఉన్న ఎకరం 20 గుంటల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు తమ వారసత్వ భూమిగా పేర్కొంటూ ఆక్రమించుకున్నారని ఆరోపించారు. గతంలో ప్రభుత్వం బొందలా గడ్డ కోసం నేరెళ్ల పల్లి గ్రామ ప్రజలు ఇండ్ల స్థలం కోసం కేటాయించిన భూమిపై అక్రమంగా హక్కులు చెలాయిస్తున్నారని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి భూమిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నేరళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ?కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**?కరీంనగర్ జూన్ 02 (తెలంగాణ వాణి)**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరిం చారు. అదేవిధంగా, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. ?పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు సిబ్బందికి, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీ చేశారు. ?శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణా లర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ,ప్రజల రక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుం టుందని తెలియజేసారు. ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, పలు వురు పోలీసు ఉన్నతాధికారు లు,ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు,ఆర్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుగ్గార మండల నాలుగు గ్రామాలకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు

**జగిత్యాల /బుగ్గారం :2 జూన్ (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం లోని నాలుగు గ్రామాలకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు అయినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపీపీఎస్ శకల్ల, ఎంపీపీఎస్ వెలుగొండ, ఎంపీ యుపీఎస్ చిన్నాపూర్, ఎంపీ యూపీఎస్ గంగాపూర్ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రీ-ప్రైమరీ మంజూరు అయినట్లు ఎంఈఓ తెలిపారు. ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రాధాన్యతనిస్తూ మంజూరు చేసినందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్లే మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, వివిధ రకాల టిఎల్ఎం తో చిన్నారులకు బోధన అందించ బడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను సమీప ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు



**నాగిరెడ్డి పేట మండలం జూన్ 2:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని చినూర్ , బంజారా, నాగిరెడ్డి పేట, ధర్మారెడ్డి, పోచారం , మాటూర్ , మాసానిపల్లి గ్రామాలలోని దాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున డి సి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్ సందర్శించారు . నేడు మాసానిపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రం లోని దాన్యం కొనుగోలు పూర్తయింది . సందర్భంగా డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు ధాన్యాన్ని వేగంగా తూకం పూర్తిచేయాలని సూచించారు . రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో ఏటీఎం రామ్ నారాయణ గౌడ్ , డిటి సురేష్ ,బిసిలు దత్తు , నారాయణ , నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరు లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**పటాన్ చెరు, జూన్ 2, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని, పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జాతీయ రహదారి సమీపంలో గల తెలంగాణ అమరవీరుల స్తూపానికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చేపట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారం చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పటాన్ చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశు వైద్యశాలల నూతన భవన నిర్మాణానికి 1.40 కోట్లు మంజూరు

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జూన్ 02 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు రాష్ట్రపశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఏరియా పశు వైద్యశాలకు నూతన భవన నిర్మాణం కోసం, ఎల్కతుర్తి మండలం ముల్కనూర్ గ్రామానికి పశువైద్యశాలకు నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.1.40 కోట్ల నిధులను మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు జారీ చేసింది. పశుపోషక రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హుస్నాబాద్ పశువైద్యశాలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన భవన నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. ఈ మేరకు ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి. నెం.36 ద్వారా అధికారిక ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పశుపోషక రైతులు తమ పశువులకు నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు, ఆధునిక సదుపాయాలతో కూడిన భవనం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకు వస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈనిధుల మంజూరు కు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## కొమురవెల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొమురవెల్లి జూన్.2(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ, నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, గొల్లపల్లి సీను, మల్లం బాలయ్య, జనగాం శ్రీకాంత్, బత్తిని నర్సింహులు, స్వాములపల్లి రమేష్, సార్ల లింగం, బోచ్చు ఎల్లయ్య, ఏర్పుల రాజు, చెరుకు రమణారెడ్డి, వంగ ప్రసాద్ రెడ్డి, మల్లం శేఖర్, పబ్బోజు రాములు చారి, గీస లింగం, సార్ల కోల్ బాయ్ కనకయ్య, నాగరాజు, కిషన్, గోదల నవీన్, లింగంపల్లి మహేష్, వడ్డూరి రవి, పుట్ట శ్రీనివాస్, పంజా మల్లేశం, చింతల రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలానికి మరో నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు : ఎంఈఓ

**ధర్మారం :జూన్ 02 (తెలంగాణ వాణి )**



2026 -27 విద్యా సంవత్సరానికి ధర్మారం మండలానికి మరో నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ధర్మారం మండలంలోని ప్రాథమిక పాఠశాల రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల ఖానంపల్లి ప్రాథమిక పాఠశాల ధర్మారం ప్రాథమిక పాఠశాల కటికనపల్లికి ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలతో అనుబంధంగా నిర్వహించబడతాయని, వీటి నిర్వహణకుగాను ఒక బోధకురాలు ఆయాను నియమించుకోవడం జరుగుతుందని, బోధనభ్యాసానికి కావలసిన బోధనోపకరణాలు,ఆటవస్తులు ఫర్నిచర్, ఏకరూప దుస్తులు సమకూర్చబడతాయని తెలిపారు. ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన విద్య బోధన చేయబడుతుందని తెలిపారు. ఇట్టి విషయాన్ని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం భావించి విద్యార్థులను అధిక సంఖ్యలో సమకూర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లలందరినీ ఈ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

# హరీష్‌రావు సేవలు తెలంగాణకు దిక్సూచి

- ముందస్తు జన్మదిన వేళ శుభాకాంక్షలు తెలిపిన ఆదర్శ్ రెడ్డి
- నాయకులతో కలిసి ప్రత్యేక భేటీ

**పటాన్ చెరు, జూన్ 2 (తెలంగాణ వాణి రిపోర్టర్)**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్ష ఉపనేత తన్నీరు హరీష్ రావును పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో హరీష్ రావు అందించిన సేవలు రాష్ట్రానికి దిక్సూచిగా నిలిచాయని పేర్కొన్నారు.



ముఖ్యంగా నీటిపారుదల, రైతు సంక్షేమం, వైద్య ఆరోగ్య రంగాల్లో ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా హరీష్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళ వారం తిరుపతి పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ముందస్తుగా హరీష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్, జిన్నారం మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## గీతంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

- ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులు, సిబ్బంది పిల్లలు
- క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహణ



**పటాన్ చెరు, జూన్ 2, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
ఉద్యోగుల సంపూర్ణ అభివృద్ధి, శ్రేయస్సు పట్ల తన నిబద్ధతలో భాగంగా, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్, అధ్యాపకులు, సిబ్బంది పిల్లల కోసం వేసవి క్రీడా శిబిరాన్ని ప్రారంభించింది. వేసవి సెలవులలో వారికి క్రమబద్ధమైన క్రీడా శిక్షణను అందించడమే లక్ష్యంగా దీనిని ఆరు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రూపొందించారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన క్యాంపస్ కోచ్ ల మార్గదర్శనంలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్, క్రికెట్ లో శిక్షణను అందిస్తున్నారు. క్రమం తప్పని శిక్షణా తరగతుల ద్వారా, ఇందులో పాల్గొనే వారు జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను అలవర



చుకుంటూ, ప్రాథమిక క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని పొందుతారు. శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా యువ మనస్సులను తీర్చిదిద్దడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. చిన్న వయస్సులోనే పిల్లలకు క్రీడలను పరిచయం చేయడం ద్వారా, గీతం హైదరాబాద్ ప్రాథమిక స్థాయిలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడానికి, క్రమశిక్షణను అలవర్చడానికి ప్రయత్నిస్తోంది. క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ నేతృత్వంలోని ఈ చొరవ, చైతన్యవంతమైన, సమ్మిళిత క్యాంపస్ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై గీతం యొక్క నిరంతర దృష్టిని ప్రతిబిం బిస్తుంది. ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అర్థవంతమైన భాగ స్వామ్య అవకాశాలను కల్పించడం ద్వారా 'గొప్ప ప్రదేశంలో తాము పనిచేస్తున్నాం' అనే సంస్కృతిని పెంపొందించాలనే సంస్థ యొక్క విస్తృత మానవ వనరుల దార్శనికతకు అనుగుణంగా దీనిని రూపొందించారు. ఈ కార్యక్రమం గురించి క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ అధికారులు మాట్లాడుతూ, ఈ శిబిరం కేవలం క్రీడా శిక్షణకు మాత్రమే పరిమితం కాదని, ఇది చిరస్మరణీయ అనుభవాలకు వేదికగా నిలవడం, చురుకైన జీవనశైలిని ప్రోత్స హించడం, గీతం కుటుంబాల మధ్య సామూహిక భావనను బలోపేతం చేయడం వంటి వాటికి సంబంధించినదని వివరిం చారు. తరగతి గదులు, కార్యాలయాలకు అతీతంగా అభ్యసనం, అభివృద్ధి విస్తరించి, వ్యక్తులు, కుటుంబాల సంపూర్ణ ఎదుగు దలకు, శ్రేయస్సుకు దోహదపడతాయన్న గీతం హైదరాబాద్ నమ్మకాన్ని ఈ వేసవి క్రీడా శిబిరం మరింత బలపరుస్తోంది.

## అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చిదిద్దాలి
- జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను పంపిణీ చేసిన మంత్రి
- తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు

**మెదక్ ; జూన్ 02(తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం మహిళల సాధికారత యువతకు ఉపాధి అవకాశాలు విద్య, వైద్యం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు ప్రజలకు పారదర్శక జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఐక్యత



సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు జిల్లా మహిళా సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమైక్య సభ్యులకు 102 కోట్ల 35 లక్షల జంబో చెక్కు ను మంత్రి మహిళలకు అందించారు శంకరం పేట (ఆర్) మండలం గరిపల్లి గ్రామానికి చెందిన వారికి 5 మంది లబ్ది దారులకు ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరి పత్రాలు అందించారు గుడిసెలు లేని మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలన్నారు విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మంత్రి అభినందించి మెమెంటో లు అందజేశారు వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించి సుదీర్ఘంగా పరిశీలించారు అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ గ్రంథాలయల చైర్మన్ సుహాసిని రెడ్డి ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు స్వతంత్ర సమరయోధులు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**పాల్గొన్న తెల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి**

**తెల్లాపూర్ జూన్ 02 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్



ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు అన్నారు.



## విత్తనాలు ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీలు.

**ఇబ్రహీంపట్నం జూన్ 2 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, ఎస్.ఐ. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం సోమవారం మండలంలోని విత్తనాలు,ఎరువులు, పురుగుమందుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసింది. తనిఖీల సందర్భంగా దుకాణాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు--అమ్మకాల రికార్డులు,నిల్వల వివరాలు బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. రైతులకు విక్రయించే ప్రతి ఉత్పత్తికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని,అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలు,ఎరువులు పురుగుమందులను మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు. అలాగే నకిలీ, నాసిరకం లేదా అనుమతి లేని వ్యవసాయ ఉత్పాదనల విక్రయానికిపాల్పడినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదనలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ తనిఖీలలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని



**ధర్మారం జూన్ 02 (తెలంగాణ వాణి)**
ధర్మారం ఆదర్శ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్టు ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థిని మేకల సౌమ్య పదవ తరగతి పరీక్షలో 600కు 562 మార్కులు సాధించి ఇటీవల విడుదలైన తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్ బిటెక్ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ లో సీటు సాధించడం జరిగిందన్నారు. సీటు సాధించిన విద్యార్థికి అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ రాజ్ కుమార్.

## 81 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నిర్మల్ - కుంటాల: జూన్ 02 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంటాల మండలానికి చెందిన 36 మంది, నర్సాపూర్ (జి) గ్రామానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు మొత్తం 81 చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయం పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ సాధ్యం: మోహన్‌రావు పటేల్



**నిర్మల్ - భైంసా: జూన్ 02 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని బీజేపీ కార్యవర్గ సభ్యుడు,ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి అయి 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఉద్యమ ఆశయాల సాధనపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.గత,ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు,రైతులకు భరోసా, పేదలకు సంక్షేమ ఫలాలు అందినప్పుడే తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు పూర్తిగా నెరవేరినట్లవుతాయని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన ప్రభుత్వ విప్ మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**ఆదిలాబాద్, జూన్ : 02 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఇందిరమ్మ ఇళ్ళు పథకం దేశానికే ఆదర్శం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా పట్టణంలోని 42వ వార్డు రిక్షా కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు బైష్ ఠాకూర్ మంగళ, గణపత్ వార్ దేవమ్మ-వసంత్ రావుల గృహ ప్రవేశానికి ప్రభుత్వ విప్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం సలహాదారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని నీరుపేదల కళను నిజం చేస్తుందని, అందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా విడతల వారీగా లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను అందజేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు వివరాలను తెలుసుకొని వారికీ నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ప్రభుత్వం తరపున వస్త్రాలను ప్రభుత్వ విప్, కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, గృహనిర్మాణ శాఖ పిడి శంకర్, వార్డ్ కౌన్సిలర్ స్వాతి,ఇతర అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

**జాతీయ జెండాను, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ..**



**కుత్బుల్లాపూర్, జూన్ 02 (తెలంగాణ వాణి)**
మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , జాతీయ జెండాను , బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ 14 ఏళ్ల ఉద్యమం, పదేళ్ల ప్రగతి పాలనతో తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలిపారు. ఈ నేల ఆత్మగౌరవం, ఆస్తిత్వ రక్షణ కోసం తెలంగాణ సైనికులుగా నిరంతరం పోరాడుదామని, తెలంగాణ వ్యతిరేక కుట్రలను చేదిద్దామని, మన తెలంగాణను కాపాడుకుందామని సభ్యులు అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు, మహిళా నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడి కార్యాచరణతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

**చర్ల, జూన్ 02 (తెలంగాణ వాణి)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ, తెలంగాణ అమరవీరులకు నివాళులర్పణ, పార్టీ జెండాల ఆవిష్కరణ, వంటి కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు నాయకత్వం వహించారు. గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ మండల వ్యాప్తంగా వేడుకలను విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులను చైతన్యపరుస్తూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న తీరు వల్ల చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. వేడుకలను విజయవంతం చేసిన విజయ్ నాయుడిని పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

# కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- **ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం.**

**నిర్మల్, జూన్:02(తెలంగాణ వాణి ప్రతినిధి)**
కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముం దుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93




లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన



విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్, జూన్ : 02 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ వెల్ఫేర్) మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద, కలెక్టరేట్ ప్రాంగణంలోని అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ చౌక్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ, అతిథులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి తన అధికారిక సందేశాన్ని అందించారు. అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్వ యేత్మ, తొడసం పూర్ణాబాయి, దుర్వ కమలాబాయి, ఆత్రం రత్నాబాయి, రాథోడ్ పుష్పలత లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. అలాగే మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పురోగతిని సాధించడంలో కృషి చేసిన ఆదిలాబాద్ గ్రామీణ మండలం బూర్నూర్ గ్రామ సర్పంచ్ ఆత్రం



గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఈ. రాకేష్, బోథ్ మండలం ధన్నూర్ గ్రామ సర్పంచ్ అల్మ రోహిని వినయ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇందూరి శిరీష, బేల మండలం డోప్టాలా గ్రామ సర్పంచ్ బోడకుంటి వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి జి. దేవన్నలకు ప్రసంశా పత్రాలను అందజేశారు. స్వయం ఉపాధి కోసం సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక పునరావాస పథకంలో భాగంగా ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. కొత్తగా మీసేవా కేంద్రాల నిర్వహణకు ఎంపికైన ఐదుగురికి మీ సేవా కేంద్రాల మంజూరి పత్రాలను అందజేశారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 13 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల రూపాయల విలువ చేసే ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఇందులో మొబైల్ బ్యాడ్రీ ట్రై సైకిళ్లు ఉన్నాయి. అనంతర కలెక్టర్ సమావేశ మందిరంలో సిఎం-కప్ విజేతలను సన్మానించి, ప్రోత్సాహకంగా 10 వేల రూపాయలను ప్రభుత్వ విప్ అందజేశారు.
తెలంగాణగా రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహజన్, ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, ఎస్.రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 507 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పంపిణీ

- **లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూడాలన్న నా కల నేడు నెరవేరింది**
- **అర్హతే కొలమానం, ఇళ్ల పంపిణీలో రాజకీయం లేదు.**
- **మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాయిని**

**హనుమకొండ, జూన్ 2, (తెలంగాణ వాణి టౌన్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శాయంపేటలో నిర్మించిన ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొత్తం 507 రెండు పడకల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లక్కీ డ్రా విధానం ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు చేశారు.
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమానికి ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాయంపేటలోని రెండు పడకల ఇళ్ల సముదాయాన్ని సందర్శించి లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు. నిర్మాణాల నాణ్యత, మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నాను. ఇల్లు కోసం ఆశగా ఎదురు చూసిన కుటుంబాల కళ్లలో ఆనందం చూడాలన్న నా కోరిక నేడు నెరవేరింది. నిరాశ్రయ కుటుంబాలకు సొంత గూడు అందించడం కంటే గొప్ప సంతృప్తి ఇంకొకటి లేదు అని అన్నారు.




శాయంపేటలో నిర్మించిన ఇళ్ల స్థలాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కుటుంబాలకు కేటాయించిందని, అనంతరం ఆ స్థలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు ఇళ్లను అందించడం ద్వారా వారి హక్కులను పరిరక్షించినట్లయ్యిందన్నారు.
భద్రకాళి మడ అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు, ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అలాగే వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోతన నగర్ భూ నిర్వాసితులకు సైతం పరిహారంగా ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 23 వేల మంది అర్హులైన గృహరహితులు ఉన్నప్పటికీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో అత్యంత అర్హులను గుర్తించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేశారని వివరించారు. గతంలో ఇళ్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసిన అనేక కుటుంబాలకు నేడు న్యాయం జరిగిందన్నారు.
వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ పూర్తిగా పట్టణ ప్రాంతం కావడంతో ఇంటి స్థలాల కొరత పెద్ద సవాలుగా మారిందన్నారు. ఇంటి స్థలం లేకపోవడం వల్ల అనేక మంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నారని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.
ముఖ్యమంత్రి మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి సహకారంతో ఇప్పటికే మొదటి, రెండో దశల గృహ నిర్మాణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని, నగరంలో తగిన స్థలాలను గుర్తించి త్వరలోనే మూడో దశ రెండు పడకల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చేయనున్నట్లు ప్రకటించారు. నగరంలోని ప్రతి నిరాశ్రయ కుటుంబానికి దశలవారీగా గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో ఎక్కడా రాజకీయాలు చేయడం లేదని, అర్హతే ఏకైక ప్రమాణమని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఎవరైనా ఇళ్ల పేరుతో డబ్బులు అడిగినా, తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో కేటాయించిన ఇళ్లను కొందరు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం ఉందని, అలాంటి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు. గృహం అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక అవసరమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.
ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నామని, రహదారులు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో భారీగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ పథకాల నుంచి దూరం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమం సందర్భంగా ఇళ్ల కేటాయింపు పత్రాలు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా అద్దె ఇళ్లలో జీవిస్తున్న తమకు సొంత గూడు లభించడం జీవితంలో మరిచిపోలేని రోజుగా అభివర్ణించారు. సభా ప్రాంగణంలో లబ్ధిదారుల కుటుంబాలు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ హసన్ పర్తి లో నాన్-టీచింగ్ సిబ్బంది నియామకాలు

**మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

**హసన్ పర్తి జూన్ 2 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
హసన్ పర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న నాన్-టీచింగ్ సిబ్బంది పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాస్ తెలిపారు.పాఠశాలలో రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులు, ఒక నైట్ వాచ్ ఉమెన్ పోస్టు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, గుర్తింపు పొందిన సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇస్తామని, అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ నియామకాలు పూర్తిగా కాంట్రాక్టు ప్రాతిపదికననిర్వహించబడతాయని, ఎంపికైన అభ్యర్థులు 11 నెలలపాటు లేదా విద్యా సంవత్సరం ముగిసే వరకు



విధులు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.పనితీరు సంతృప్తికరంగా లేకపోతే ఏ సమయంలోనైనా సేవలను రద్దు చేసే అధికారం యాజమాన్యానికి ఉంటుందని స్పష్టం చేశారు. హసన్ పర్తి మండలానికి చెందిన మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హతలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాల ప్రతులతో కూడిన దరఖాస్తులను జూన్ 4 ఉదయం 10 గంటల నుంచి జూన్ 8 సాయంత్రం 5 గంటలలోపు కేజీబీవీ హసన్ పర్తి లో నిర్ణీత దరఖాస్తు ఫారంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ధ్రువపత్రాల ఆధారంగా మెరిట్ అభ్యర్థులను ఎంపిక చేసి, వారి పనితీరు, నైపుణ్యాలను అంచనా వేసేందుకు ముగ్గురు మండల స్థాయి అధికారులతో కమిటీ తుది ఎంపిక చేపడుతుందని ఎంఈవో వివరించారు. మరిన్ని వివరాలకు కేజీబీవీ హసన్ పర్తి సంప్రదించాలని సూచించారు.

## తాలిపేరు వాగులో మునిగి తండ్రి-కొడుకుల మృతి

**చర్ల, జూన్ 02 (తెలంగాణ వాణి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మొగళ్లపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాముల సూర్యరావు (38), ఆయన కుమారుడు దేవ్ హర్ష మంగళవారం ఉదయం తాలిపేరు వాగులో చేపల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో మునిగిపోయినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం తండ్రి-కొడుకుల మృతదేహాలను వెలికితీశారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సభ్యులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సూర్యరావు గ్రామంలో అందరితో స్నేహపూర్వకంగా మెలిగే వ్యక్తిగా గుర్తింపు పొందారని గ్రామస్తులు తెలిపారు.భర్త, కుమారుడిని ఒకేసారి కోల్పోయిన రాణి రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునే ఈ దుర్ఘటన జరగడంతో మొగళ్లపల్లి గ్రామంలో ఒక్కసారిగా శోకసంద్రంగా మారింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన తెల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్





**తెల్లాపూర్, జూన్ 2 (ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకం మరియు తెలంగాణ రాష్ట్ర పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులను స్మరించుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుడు హరి శంకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తుచేస్తూ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశాలు అందించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వివిధ కార్యక్రమాలు నిర్వహించగా అందరూ ఆనందంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాఠశాల వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

## పర్యావరణ పరిరక్షణలో రాష్ట్ర స్థాయి గుర్తింపు.. తెల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు బెస్ట్ అవార్డు




**తెల్లాపూర్ జూన్ 2 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) మరోసారి ప్రతిభను చాటుకుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సమ్మర్ క్యాంప్--2026లో పర్యావరణ పరిరక్షణ, అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు పాఠశాలకు "బెస్ట్ అవార్డు ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ అవేర్‌నెస్ యాక్టివిటీస్" పురస్కారం లభించింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణపై చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, మొక్కల పెంపకం, పచ్చదనం పెంపొందించే చర్యలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ మాట్లాడుతూ, పాఠశాలకు లభించిన ఈ గుర్తింపు విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని తెలిపారు. భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

## కేకే కమిటీ ఉద్యమ కారులందరిని గుర్తించాలి

**తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా చైర్మన్ కుమార్ స్వామి**

**తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**




**కరీంనగర్ టౌన్ జూన్ 02 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియో జకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంన గర్ జిల్లా చైర్మన్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవి ర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జెండా ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి రాష్ట్ర ఉపా ధ్యక్షులు పడిగల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ఉద్యమకా రులు మేధావులు సుదీర్ఘ పోరాటం ఫలితంగా 1200 అమరవీరుల త్యాగ ఫలితం గా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం లో ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు జెండా పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉంది అని అన్నారు.తెలంగాణ అమర వీరులు కలలుగన్న తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేరాలం టే కలిసికట్టుగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందని తెలపడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు మేలు చేసే అటువంటి కార్యక్రమాలు రూపొందించడం కొంత ఉపశమనం కలిగించింది మళ్ళీ జూన్ రెండు వరకు తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటు వంటి హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్య మకారుల మనోభావాలను గుర్తించి తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా ప్రభు త్వం చర్యలు ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్య క్షులు పడగల రవీందర్ రెడ్డి గరిక కోటేశ్వర్,గాజుల శ్రీనివాస్ గౌడ్,మానకొండూరు మండల అధ్యక్షులు గోశెట్టి సంజీవ్,గడ్డం సంపత్, బూడిద వినోద్ కుమార్, కోనమల్ల మల్లేశం,కోమల సత్య శంకర్ మొగిలి బొంతల సంపత్ హుడి బాబా భూమేష్ కన్నబోయిన రవి, బొంతల సంపత్,మహిళా ఉపాధ్యక్షురాలు మేకల మాధవి,ఉత్తర తెలంగాణ మహిళా అధ్యక్షురాలు కారుపాకలమున్న ఆవారు లత ఘర్షకుర్తి ఉమారాణి మహదేవుని భార్గవి భాగ్యలక్ష్మి బాలామణి, వనజ,శారద, సుజాత రెడ్డి, సత్య గౌరీ విజయ కవిత దేవేంద్రారెడ్డి, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం.
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి : జూన్, 2(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణమైన రోజని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు సామాజిక సామరస్యం, శాంతిభద్రతలు కూడా బలోపేతమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ పోలీసు శాఖ శాంతిభద్రతల





పరిరక్షణలో అంకితభావంతో పనిచేస్తోందని, ఒకప్పుడు సమస్యాత్మక ప్రాంతాలుగా భావించిన అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొన్నదని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడటం పోలీసు శాఖ నిరంతర కృషి ఫలితమని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, అవినీతి, నిర్లక్ష్యానికి తావివ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసిన సేవా పతకాలను కమిషనర్ అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, వివిధ విభాగాల అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్బావ దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకే చెందాలి.**

**హుస్నాబాద్ జూన్ 2 (తెలంగాణ వాణి ఆర్ సి)**
తెలంగాణ రాష్ట్ర12వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవనం వద్ద జెండానుఆవిష్కరించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడపే మల్లేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి పేదలకు చెందే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.నిత్యావసర వస్తువులను కృత్రిమ కోరత సృష్టించి అధిక ధరలు పెంచి నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం అదుపు చేయకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,అధిక ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులో తేవాలని ప్రభుత్వాల ను గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్



కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రోళ్ళ భాగ్య, సిపిఐ మండల నాయకులు ఎనగందులలక్ష్మీనారాయణ,పిట్టల మొగిలయ్య, బింగి సమ్మయ్య,అయిలేని మల్లారెడ్డి, మహ్మద్ అంకుశావలి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుంటిపెల్లి లక్ష్మి, దొంతర బొయిన రాజవ్వ పెద్దినిర్మల, చొక్కం ఎల్లవ్వ, దొంతర బొయిన రజిత తదితరులు పాల్గొన్నారు.



## తల్లితండ్రులపై మమకారంతో పాఠశాలకు ప్యూరిఫైడ్ మిషన్ అందజేత

**ధర్మారం, జూన్ 02 (తెలంగాణ వాణి)**
మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన సంధినేని శంకర్, రవి, నరసింహ మనోహర్ లక్ష్మణ్ వారి తల్లిదండ్రులైన సంధినేని భూమయ్య- కొమరవ్వ జ్ఞాపకార్థం గంటకు 100 లీటర్ల సామర్థ్యం గల ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ మిషన్ ను పాఠశాలకు మంగళవారం బహుకరించగా పాఠశాల హెచ్ఎం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ధర్మారం మండల ఎంఈఓ పోతు ప్రభాకర్ హాజరై స్థానిక సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు తో కలిసి ప్యూరిఫైడ్ వాటర్మిషన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను ఎంఈఓ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్, సర్పంచ్ రేవతి మాట్లాడుతూ స్వార్థం కోసం రూపాయి ఖర్చు పెట్టి వంద రూపాయల ప్రచారం చేసే ఈ రోజుల్లో గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు స్వచ్ఛమైన ప్యూరి ఫైడ్ వాటర్ అందించాలనే ఉద్దేశంతో వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వార్డు సభ్యులు రాపెల్లి శ్రీకాంత్ బెదుగం హారిక అంజయ్య, నిట్టు లక్ష్మీ రాయలింగు, తీగుళ్ల రవళి కిరణ్, దాసరి సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు, సి ఏ, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఎంపికైన యువతులను సన్మానించిన కలెక్టర్

- యువతులు సైన్యంలో చేరేందుకు ముందుకు రావాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, జూన్ 02(తెలంగాణ వాణి)**
పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన యువతులు సిలివెరి శ్రీజ, చిప్ప శశివర్షిణి భారత సైన్యంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, దేశ సేవ కోసం భారత సైన్యం, భారత వైమానిక దళంలో చేరడం ఎంతో గౌరవప్రదమైన విషయమని అన్నారు. యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన ఇద్దరు యువతులు అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా నుంచి మరింత మంది యువత, ముఖ్యంగా యువతులు భారత సైన్యం, వైమానిక దళం, నౌకాదళం వంటి రక్షణ రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు



అవసరమైన శిక్షణ, మార్గదర్శనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఉద్యోగాలు సాధించిన యువతుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులకు, యువశక్తి ప్రోగ్రామ్ నిర్వాహకులకు, శిక్షణ అందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకం

**రాష్ట్రావతరణ వేడుకలో డాక్టర్ కవ్వంపల్లి**



**తిమ్మాపూర్ జూన్ 02 (తెలంగాణ వాణి)**
ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మానకొండూ ర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడూతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు భావి తరాలకు స్ఫూరిదాయకమని పేర్కొ న్నారు.అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. తెలంగాణ ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షలు నెరవేరే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆ కృషి ఫలితంగానే పలు రంగాల్లో అభివృద్ధి సాధ్యమైందని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర పురోగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, తమ్మనవేణి రమేశ్, మామిడి అనిల్ కుమార్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, పోతుగంటి శ్రీనివాస్, అయి తం మహేశ్, వడ్లూరి స్వామి, చంటి తదితరులు పాల్గొ న్నారు.

## సిరికొండలో ఇందిరమ్మ గృహ ప్రవేశాలు

**ముఖ్యఅతిథిగా డాక్టర్ కవ్వంపల్లి హాజరు**

**ఇల్లంతకుంట: జూన్ 02 (తెలంగాణ వాణి)**
ఇల్లంత కుంట మండలం సిరికొండ గ్రామంలో 8మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు జరుపుకు న్నారు. పయ్యావుల లక్ష్మి, పయ్యావుల లచ్చవ్వ, తిప్పరవేణి లత, తిప్పరవేణి బాలక్ష్మి, కోల మహేశ్వరి, నీలం మౌనిక, ఉమ్మరవేణి లచ్చవ్వ, గొల్లపల్లి నరేష్ లు జరుపుకున్న గృహప్రవేశ కార్యక్రమాలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై వాటిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పేద కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవడం, వారి కళ్లల్లో సంతోషాన్ని చూడటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గృహ నిర్మాణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు తమకు అందిన ఇళ్లను సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు ఊట్కూరి వెంకటరమణా రెడ్డి, గుడిసె అయిలయ్య, కోలపురి అంతగిరి,స్థానిక సర్పంచ్ గొడుగు విఠల్, సిరికొండ గ్రామశాఖ అధ్య క్షుడు బి.బాలమల్లు,పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్గందుల ప్రసాద్,బొల్లవేణి రమేశ్,కె.నవీన్ రెడ్డి, చంద్రారెడ్డి,నేరెళ్ల విజయ్ గౌడ్,సంజీవ్,తీగల పుష్పలత తదితరులు



పాల్గొన్నారు.



**72 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
ఇల్లంతకుంట మండలానికి చెందిన 72 మంది లబ్ధిదారు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబా లకు సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగానే ఆర్థిక సహాయాలు మంజూరవుతున్నాయని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఇప్పటి వరకు 24 విడుతల్లో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని,తాజాగా 25వ విడుతలో 72 మంది లబ్ధిదారులకు 19,18,500 రూపాయలు మంజూరు కాగా,వాటిని చెక్కుల రూపేణా అందజేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శశికళ,తహసీల్దార్ సురేష్,ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె అయిల య్య,ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు,పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎల్గం దుల ప్రసాద్,కోలపురి అంతగిరి,తీగల పుష్పలత, బొల్లవేణి రమేశ్,కె.నవీన్ రెడ్డి, చంద్రారెడ్డి,నేరెళ్ల విజయ్ గౌడ్, సంజీవ్, గొడుగు విఠల్, బి.బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు

. డీసీవో రామ్మోహన్, మానిటరింగ్ ఆఫీసర్ షేక్ చాంద్, కామారెడ్డి పీఏసీఎస్ సీఈవో సతీష్ లు అడ్లూరు ఎస్సీ కాలనీ, ఇస్రోజీవాడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు జరుగుతున్న ఇబ్బందులను వారు అడిగి తెలుసుకు న్నారు. లారీలు సక్రమంగా రావడం లేదని, దీంతో అడపా దడపా కురుస్తున్న వర్షాలకు ధాన్యం బస్తాలు నాని ఇబ్బందులు అవుతున్నాయని వారి దృష్టికి రైతులు తీసుకువచ్చారు. దీంతో లారీ కాంట్రాక్టర్ శ్రీరాములుతో మాట్లాడారు. రోజుకు కనీసం మూడు లారీలు పంపించాలని, ధాన్యం రెండు, మూడు రోజుల్లో రైతుల వద్ద నుంచి తరలించేలా చూడాలని ఆదేశించారు.

## హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి



**హుస్నాబాద్ జూన్ 02 (తెలంగాణ వాణి ఆర్ సి)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా పచ్చునూరు గ్రామానికి చెందిన దాసారపు కార్తీక్ (25)గా గుర్తించారు. మృతుడు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల నిమిత్తం కూలి పనికి హుస్నాబాద్ కు వచ్చాడని, మంగళవారం స్నేహితులతో కలిసి చెరువులోకి దిగగా నీటి లోతు ఎక్కువ ఉండడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**రాజపేట జూన్: 02 (తెలంగాణ వాణి)**

రాజపేట మండలం బొందు గుల గ్రామంలో గోపగాని శ్రీధర్ గౌడ్ వడదెబ్బతో మృతి చెందాడు. వీరి కుటుంబానికి మండల గౌడ సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాజపేట గ్రామ ఉపసర్పంచ్ నమిలే కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో సత్య నారాయణ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి ప్రధాపాల్గొన్నాభీమ గాని గోపాల్ గౌడ్ మండల ఉపాధ్యక్షుడు కీసర సత్తయ్య గౌడ్ గుండె గాని శ్రీనివాస్ గోపగానికి యాదగిరి గౌడ్ బాలయ్య గౌడ్ షాపురం శ్రీశైలం గౌడ్ గ్రామ కే జి కే ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో ఇంజినీర్ మృతి



**తెల్లాపూర్, జూన్ 2 (తెలంగాణ వాణి)**

ఉస్మాన్‌నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఓ యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే, ఓ టిప్పర్ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, స్నేహితులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, ఆ దృశ్యాలు హృదయ విదారకంగా మారాయి.ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవరుపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, జూన్ 02 (తెలంగాణ వాణి)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో తంగడపల్లి హై స్కూల్ వద్ద జరిగిన ఈ వేడుకను చౌటుప్పల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాల పాటు సాగిన పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఈ కలసాకారం కావడంలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు పోషించిన కీలక పాత్రను పోషించి ఆయన నాయకత్వంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రస్తావించారు. రాష్ట్రం ఏర్పాటులో అమరులైన వారిని స్మరించుకుంటు తెలంగాణ ఏర్పడిన తర్వాత అమలైన సంక్షేమ పథకాలు, గ్రామీణాభివృద్ధిలో జరిగిన మార్పులను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ సమాజం తన అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటుకునే గొప్ప సందర్భమన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి జరుపుకున్న ఈ వేడుక గ్రామంలోని ఐక్యతను చాటిచెప్పడమే కాకుండా రాష్ట్ర పురోగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే స్ఫూర్తిని నింపిందన్నారు. అనంతరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి నేతలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై తెలంగాణ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం రాజరత్నం , నిమ్మల లచ్చయ్య, కేతరాజు ముత్యాలు, అస్లాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ?అస్తమించిన సామాజిక శ్వాస: మరణంలోనూ చూపునిచ్చిన అభ్యుదయవాది బోయిని చంద్రమౌళి!

**హుస్నాబాద్:రూరల్,జూన్02 (తెలంగాణ వాణి)**



సమాజంలో అసమానతలపై గళమెత్తి, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం తపించిన ఒక గొప్ప అభ్యుదయవాది ప్రస్థానం ముగిసింది. చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త బోయిని చంద్రమౌళి మంగళవారం నాడు హనుమకొండలో గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన మరణవార్త వినగానే తెలంగాణవ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాల నాయకులు, మేధావులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. చంద్రమౌళి మరణం సామాజిక రంగానికి తీరని లోటును మిగిల్చింది.

**సమాజ చైతన్యమే శ్వాసగా...**



చంద్రమౌళి కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఆచరణలో చూపించిన నిజమైన అభ్యుదయవాది. ఆయన చిన్ననాటి నుంచే గ్రామాల్లో వేళ్లూనుకుపోయిన అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు. సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపడానికి విద్య ఒక్కటే ఏకైక మార్గమని బలంగా నమ్మిన ఆయన, పేద పిల్లలందరూ ఖచ్చితంగా చదువుకోవాలంటూ ఊరూరా అవగాహన కల్పించారు. దీనితో పాటు సమాజాన్ని పట్టి పీడిస్తున్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, హేతుబద్ధమైన ఆలోచనలను ప్రచారం చేయడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండేవారు.

**తరలివచ్చిన అభ్యుదయ లోకం**

చంద్రమౌళి భౌతికకాయాన్ని హనుమకొండ నుండి ఆయన స్వగ్రామమైన నవాబుపేటకు తీసుకురాగా, అంతిమ సందర్శనం కోసం రాష్ట్రం నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారన్న, తెలంగాణ వాణి స్టేట్ కోఆర్డినేటర్ మామునూరి సంపత్, అలాగే రాజేంద్రప్రసాద్, ముక్కెర సంపత్, మట్టిల వెంకన్న, విలాసాగరం గోవర్ధన్, బోయిని ఆది మల్లయ్య, బాబు తదితర ప్రజా సంఘాల నాయకులు, అభ్యుదయవాదులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రమౌళి భౌతికంగా మనల్ని విడిచివెళ్లినా, ఆయన ఆలోచనలు, ఆశయాలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని, వాటిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

**మరణంలోనూ సజీవం.. నేత్రదానంతో ఆదర్శం!**

"తాను మరణించినా ఈ సమాజాన్ని చూస్తూనే ఉండాలి.. తన కళ్ళు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలి" అనే గొప్ప సంకల్పంతో చంద్రమౌళి జీవించి ఉన్నప్పుడే నేత్రదానానికి అంగీకరించారు.

ఆయన ఉన్నతమైన ఆశయానికి గౌరవమిస్తూ, మరణించిన వెంటనే కుటుంబ సభ్యులు ఎంబీఎం ఆసుపత్రి సిబ్బందికి సమాచారం అందించారు. దాంతో వైద్య బృందం ఆయన భౌతికకాయం నుండి కళ్లను సేకరించారు. మరణిస్తూ కూడా ఇద్దరు అంధులకు చూపునిచ్చి, సమాజానికి ఒక గొప్ప మానవతా సందేశాన్ని అందించిన చంద్రమౌళి అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారు.

## అమెరికా కి చెందిన కోర్ డిపెండర్ ఏఐ ప్రాజెక్ట్ లాంచ్, కోలాబోరేషన్ ఈవెంట్ కార్యక్రమం

**చౌటుప్పల్, జూన్ 2 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల ఆద్వర్యం లో మంగళవారం అమెరికా కి చెందిన కోర్ డిఫెండర్ ఏ ఐ సంస్థ తో కలిసి ఉమ్మడిగా నిర్వహించే ( ఏఐ) ప్రాజెక్ట్ లాంచ్ మరియు కోలాబోరేషన్ ఈవెంట్ కి సంబందించిన ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి, కరెస్పాండంట్ భీమిడి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ ను ఉద్దేశించి కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద ఆధారపడి ఉంది. కావున ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లైవ్ ప్రాజెక్ట్ లపై గ్లోబల్ స్థాయిలో ప్రాక్టికల్ అనుభవాన్ని నైపుణ్యాలను పెంపొందించాడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశమని, ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసిన విద్యార్థులకు అమెరికా (యూఎస్ఏ) లో ప్లేసెమెంట్స్ మరియు కేరిర్ వృద్ధికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలియజేసారు. ఇట్టి ప్రతిష్టాత్మకమైన సంస్థను వినియోగించి గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి పేద విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క నైపుణ్యాలను పెంపొందించి విదేశాల్లో ఉన్నటువంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. కరెస్పాండంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ బండార్ మయూర్ రెడ్డి మరియు సిరిమళ్ళ అరుణ్ కుమార్ తో కలిసి అమెరికాలో కోర్ డిపెండర్ ఏ.ఐ సంస్థను స్థాపించడం జరిగింది. శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలతో అనుసంధానం అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఏ ఒక్క విద్యార్థి కూడా చేజార్చుకొవొద్దని ప్రస్తుతం ఏ ఐ తోనే విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు మరియు అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





## అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణకు ఘన నివాళి

**సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన**

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

**పెద్దపల్లి, జూన్ 2 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతును స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 93,659 మంది లబ్ధిదారులకు రూ.252.22 కోట్ల చేయూత పింఛన్లు అందించామని పేర్కొన్నారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద రూ.18.21 కోట్ల వ్యయంతో 30,659 కుటుంబాలకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డీసీపీ బి. రామ్ రెడ్డి, డీఆర్వో రాజేశ్వరి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి. గంగయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున హైదరాబాద్‌లో సభ నిర్వహించడం సరికాదు

**పవన్ కళ్యాణ్ ను హెచ్చరించిన జి.వి. రామకృష్ణారావు**

**కరీంనగర్ జూన్ 02 (తెలంగాణ వాణి)**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు శ్రీ జి.వి.రామకృష్ణారావు అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకంతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాల ను అర్పించిన అమరవీరులు, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మేధావులు, పార్టీ నాయకులు, కార్యకర్తల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను గుర్తు చేసుకుంటూ తెలంగాణ సాధనలో ఆయన పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.అనంతరం మాట్లాడిన జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున హైదరాబాద్‌లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సభ నిర్వహించాలనే నిర్ణ యం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు.



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన ఆంధ్ర ప్రాంత రాజకీయ నాయకులు ఇప్పు డు తెలంగాణలో రాజకీయం గా పాగా వేయాలని ప్రయ త్నించడం దురదృష్టకర మన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఉన్న సమయంలో రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ వ్యవహరించే సాహసం చేయలేదని,ప్రస్తు తం కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర రాజకీయ శక్తులకు తెలంగాణ లో అవకాశాలు కల్పిస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావా లను గౌరవించకుండా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున సభలు నిర్వహించడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని అన్నారు.తెలంగాణ ఏర్పాటు ను వ్యతిరేకించిన నాయకులు తెలంగాణ ప్రజలకు నీతులు చెప్పే హక్కు లేదని,పవన్ కళ్యాణ్ చౌకబారు రాజకీయా లు మానుకుని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించా లని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ప్రజల హక్కులను కాపాడగలిగే శక్తి బీఆర్ఎస్ మరియు కేసీఆర్ మాత్రమే నని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎలాంటి రాజకీయ శక్తులనైనా బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొంటుందని పేర్కొన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ తెలంగాణ ప్రయోజ నాల పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## ఎల్లారెడ్డి పిఏసిఎస్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవం

**ఎల్లారెడ్డి జూన్ 02 (తెలంగాణ వాణి)**

ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను పిఐసి అధ్యక్షులు ఏగుల నరసింహులు పతాకవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిఐసి మత్తమాల ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు మరి సూర్య ప్రకాష్, వెంగల బాలరాజు, చిన్నంగారి సుఖేందర్ రెడ్డి, నాగం గోపికృష్ణ, సంగ సీఈవో విశ్వనాథం, సంఘ సిబ్బంది మల్లేష్ సాయిబాబు జక్కుల కృష్ణ పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ఎల్లారెడ్డి జూన్ 02 (తెలంగాణ వాణి)**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ గాంధీచౌక్ వద్ద తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణ అధ్యక్షులు అగల్దివిటీ రాజేష్ జాతీయ జెండ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్, ప్రధాన కార్యదర్శిలు కుచులకంటి, శంకర్, పద్మ, శ్రీను, మాజీ పట్టణ అధ్యక్షులు కుశలకంటి సతీష్, సీనియర్ నాయకులు బాల్ రాజ్, సత్యం ఉపాధ్యక్షులు అల్లం, పండరి కార్యదర్శి బంజపల్లి శివ, కోశాధికారి గజానంద్, యువ నాయకులు రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**రాజపేట జూన్: 02 (తెలంగాణ వాణి విలేకరి)**



రాజపేట మండలం బొందు గుల గ్రామంలో గోపగాని శ్రీధర్ గౌడ్ వడదెబ్బతో మృతి చెందాడు. వీరి కుటుంబానికి మండల గౌడ సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాజపేట గ్రామ ఉపసర్పంచ్ నమిలే కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో సత్య నారాయణ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి ప్రధాపాల్గొన్నాభీమ గాని గోపాల్ గౌడ్ మండల ఉపాధ్యక్షుడు కీసర సత్తయ్య గౌడ్ గుండె గాని శ్రీనివాస్ గోపగానికి యాదగిరి గౌడ్ బాలయ్య గౌడ్ షాపురం శ్రీశైలం గౌడ్ గ్రామ కే జి కే ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదమ్ములకు అరుదైన గిన్నిస్ వరల్డ్ రికార్డు

**కొల్లూరి భరత్ చేతుల మీదుగా ఘన సన్మానం**



**తెల్లాపూర్/కొల్లూరు, జూన్ 2 (తెలంగాణ వాణి)**
అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన అన్నదమ్ములు అల్లపర్తి అభిషేక్, అల్లపర్తి మన్నా అర్చన్‌లను తెల్లాపూర్, కొల్లూరు ప్రాంత ప్రముఖ నాయకుడు కొల్లూరి భరత్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2, 2026న హైదరాబాద్‌లో నిర్వహించిన బృహత్తర కీబోర్డ్ సంగీత కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. గంటపాటు నిరంతరాయంగా కీబోర్డ్ వాయిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించగా, అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపికయ్యారు. ఈ రికార్డు సాధించిన విద్యార్థులకు మే 29న గచ్చిబౌలిలోని విక్టరీ హాల్‌లో నిర్వహించిన "గిన్నిస్ అచీవర్స్ మీట్" కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి గారు స్వయంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికేట్లు అందజేశారు. గిన్నిస్ రికార్డు సాధించిన కొల్లూరు-2, 2దీఎఖ 106 బ్లాక్‌కు చెందిన అల్లపర్తి అనిల్ కుమార్, కరుణ దంపతుల కుమారులు అభిషేక్, మన్నా అర్చన్‌లను ప్రత్యేకంగా అభినందిస్తూ కొల్లూరి భరత్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరి భరత్ మాట్లాడుతూ, "మన ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు అంతర్జాతీయ స్థాయిలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం మన అందరికీ గర్వకారణం. కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని విజేతలను అభినందించారు. అల్లపర్తి అభిషేక్, మన్నా అర్చన్‌ల విజయంతో కొల్లూరు, తెల్లాపూర్ ప్రాంతాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు



**మందమర్రి జూన్ 02 (తెలంగాణ వాణి విలేకరి)**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యం లో స మందమర్రి పట్టణం దొర బంగ్లాస్ ఏరియా 07 వ వార్డు లో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా జాతీయ పతకావిష్కరణ చేశారు. అనంతరం పార్టీ సీనియర్ కనకం రవీందర్, గొర్ల రామచందర్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టి బి జి కే ఎస్ యూనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యువ నాయకులు, మహిళ నాయకురాలు అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు, ఆల్ డిపార్ట్మెంట్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- వర్షాకాల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- ఈ నెల 4, 6, 8, 10 వ తేదీల్లో గ్రామ సభలు నిర్వహించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు






**నిర్మల్, జూన్ 02 (తెలంగాణ వాణి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు, రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ఈనెల 4, 6, 8, 10 వ తేదీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలలో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలుకొని ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థితులపై అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పోలీసులు, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పరస్పరం సమన్వయంతో ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ వార్డు సభలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై రైతాంగానికి, ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. దీంతో పాటుగానే ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం తహసిల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. పెండింగ్ భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ వీసీలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఎస్ డిసిఎల్ఎ నాయక్వాడి జల కుమారి, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపివో శ్రీనివాస్, సిపివో గంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**నిజామాబాద్, జూన్ 02 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగ రావు, డీఎఫ్ఓ సిద్ధార్థ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్య శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. వ్యవసాయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి



కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. చిన్నారులు చూడచక్కని అభినయంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర బాలికలు బతుకమ్మ గేయంపై నృత్యం ప్రదర్శించగా, బాలభవన్ చిన్నారులు పచ్చదనం ప్రాముఖ్యతను చాటుతూ పచ్చని చెట్టునురా నేను అనే గేయంపై ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా బాలభవన్ బాలబాలికలు కర్రసాము ప్రదర్శన ద్వారా ఆత్మరక్షణ విద్యను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ, వారికి జ్ఞాపికలు బహూకరించారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన గృహ నిర్మాణ, ఆర్.టీ.సీ సంస్థలకు బహుమతులు దక్కాయి. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




**తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవ వేడుకలు

- సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యం
- అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ
- అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా రాష్ట్రం
- సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రగతి పథంలో తెలంగాణ
- ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**కరీంనగర్:జూన్ 02 (తెలంగాణ వాణి ప్రతినిది)**
అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.

**12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానం గర్వకారణం**

2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం నేడు అభివృద్ధి, సంక్షేమం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని మంత్రి అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, ప్రతి తెలంగాణ బిడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతోం దని పేర్కొన్నారు.

**'తెలంగాణ రైజింగ్-2047'తో ప్రపంచ ఆర్థిక శక్తిగా రాష్ట్రం**

తెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్-2047" దిశానిర్దేశక పత్రాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాల ను పెంచడం, సంపద సృష్టించడం, ఆ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

**ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక విజయవంతం**

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిని ప్రతి ఇంటికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" జిల్లాలో విజయవం తంగా అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 3,506 ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. 2,913 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించారు. జిల్లా యంత్రాంగం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 78 కంపెనీలు పాల్గొని 292 మందికి ఉద్యోగాలు కల్పించాయన్నారు.

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి**

మహిళల ఆర్థిక సాధికారత కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు చేసిన 7.39 కోట్ల ఉచిత ప్రయాణాలకు గాను రూ.334 కోట్ల లబ్ధి చేకూరింద న్నారు. జిల్లాలో 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9.23 లక్షల గ్యాస్ సిలిండర్లను రూ.500కే అందించా మని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.29.78 కోట్లు వ్యయం చేసిందన్నారు.

**గృహజ్యోతి పథకం ద్వారా 153 కోట్ల లబ్ధి**

200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 1,73,627 మంది వినియోగదారులకు రూ.153 కోట్ల లబ్ధి చేకూరింది.

**రైతు భరోసా -- రైతు బీమాతో రైతుకు అండగా ప్రభుత్వం**

రైతుభరోసా పథకం ద్వారా:
1,93,544 మంది రైతులకు
రూ.143.35 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు.
రైతు బీమా పథకం ద్వారా:
మరణించిన 267 మంది రైతుల కుటుంబాలకు రూ.13.35 కోట్ల



పరిహారం అందించామన్నారు.
ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం
ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద:
10,114 మంది లబ్ధిదారులు ఎంపిక.. 7,076 ఇండ్లు నిర్మాణ దశలో 2,081 కుటుంబాలు గృహప్రవేశం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

**ధాన్యం కొనుగోళ్లలో రికార్డు..**

యాసంగి సీజన్‌లో:
319 కొనుగోలు కేంద్రాల ద్వారా2,90,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.554 కోట్లు జమ చేశామని మంత్రి పేర్కొన్నారు. అలాగే 23,710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ -- రేషన్ కార్డుల మంజూరులో విశేష పురోగతి..
జిల్లాలో విద్యార్థులకు 279 మెట్రిక్ టన్నుల సన్నబియ్యంతో భోజనం మధ్యాహ్న భోజన పథకానికి ప్రతి నెల 600 క్వింటాళ్ల సన్నబియ్యం45,920 కొత్త రేషన్ కార్డులు మంజూరు.. 96,775 మంది కొత్త సభ్యుల చేర్పు 3.20 లక్షల కుటుంబాలకు ప్రతి నెల 6,021 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ జరుగుతోందన్నారు.

**మహిళా సంఘాలకు వందల కోట్ల రుణాలు**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 980 స్వయం సహాయక సంఘాలకు రూ.147 కోట్ల రుణాలు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 18 సంఘాలకు రూ.17.70 కోట్ల బ్యాంకు లింకేజీ అందించగా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల రుణాలు అందించామ ని తెలిపారు.

**పింఛన్లు -- చీరల పంపిణీ -- మత్స్యకారులకు ప్రోత్సాహం**

1,33,293 మందికి ప్రతి నెల రూ.31.32 కోట్ల చేయూత పింఛన్లు.. 1.41 లక్షల మంది మహిళలకు ఉచిత చీరల పంపిణీ స్వయం సహాయక సంఘాలకు రూ.10 లక్షల విలువైన మొబైల్ ఫిష్ రిటైల్ యూనిట్లు మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

**విద్యారంగంలో అద్భుత ఫలితాలు**

ఈ విద్యా సంవత్సరంలో: 13,137 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షలు రాయగా
12,949 మంది ఉత్తీర్ణులు
98.57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే:
58 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం సుమారు 1,000 మంది విద్యార్థులకు సమ్మర్ క్యాంపుల ద్వారా శిక్షణ అందించినట్లు చెప్పారు.

ఎస్సీ, బీసీ విద్యార్థులకు భారీ ప్రోత్సాహం

2,535 మంది ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ ప్రవేశాలు
29,240 మంది బీసీ విద్యార్థులకు రూ.74.43 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందించినట్లు మంత్రి వెల్లడించారు.

కళ్యాణలక్ష్మి -- షాదీ ముబారక్ ద్వారా వేలాది కుటుంబాలకు సహాయం..

1,836 మందికి కళ్యాణలక్ష్మి
458 మందికి షాదీ ముబారక్
పథకాల కింద ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

ఆరోగ్యశ్రీతో 52 వేల మందికి ఉచిత వైద్యం

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా:
38 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో
52,116 మందికి ఉచిత శస్త్రచికిత్సలు ఇందుకోసం ప్రభుత్వం రూ.139 కోట్లు చెల్లించిందని చెప్పారు.

**అంగన్‌వాడీల ద్వారా తల్లులు,పిల్లలకు పోషకాహారం**

జిల్లాలోని 777 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 7,579 మంది గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ భోజనం 46,069 మంది చిన్నారులకు బలవర్ధక ఆహారం అందిస్తు న్నామని తెలిపారు.వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం మైత్రి క్లినిక్ విజయవంతంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.

**ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రిలి**

జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు,పోలీసు సిబ్బంది,న్యాయాధి కారులు, ఉద్యోగులు,స్వచ్ఛంద సంస్థలు,తెలంగాణ ఉద్యమ కారులు,జర్నలిస్టులు,జిల్లా ప్రజలందరికీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సీతా రామచంద్ర జిల్లా సమైక్య ప్రతినిధులకు స్వశక్తి మహిళా సంఘాలకు 116 కోట్ల 10 లక్షల రూపాయల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కును మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టరు అందించారు.
"అమరవీరుల ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం.ప్రజల సంక్షేమం,జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది"అని మంత్రి స్పష్టం చేశారు.అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు.వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.
వారి ప్రతిభను గుర్తిస్తూ అతిథులు జ్ఞాపకాలను అందించారు.అదేవిధంగా మంత్రి ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు.
ఉద్యోగ నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు పలువురు పోలీస్ అధికారులు వివిధ శాఖల అధికారులు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న
పలువురు అధికారులు ప్రము ఖులు ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవకాశాల కోసం రుహానీ శర్మ పోరాటం



హైదరాబాద్, జూన్ 1: ప్రస్తుతం సినీ పరిశ్రమలో కొత్త కథానాయికల హవా కొనసాగుతున్న నేపథ్యంలో పలువురు యువ నటీమణులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారిలో నటి రుహానీ శర్మ ఒకరు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాలు దక్కకపోవడంతో ఆమె కెరీర్ ఇంకా స్థిరపడే దశలోనే ఉంది. రుహానీ శర్మ తెలుగు చిత్రసీమలోకి 'చి.ల.సౌ' చిత్రంతో కథానాయికగా పరిచయమైంది. తొలి చిత్రంతోనే తన సహజ నటన, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి గుర్తింపు సంపాదించింది. ఆ సినిమా విజయంతో ఆమెపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఆ తర్వాత వచ్చిన చిత్రాలు పెద్దగా విజయాలు సాధించకపోవడంతో కెరీర్ ఆశించిన వేగంతో ముందుకు సాగలేదు. 'హిట్', 'డర్టీ హరి', 'నూటొక్క జిల్లాల అందగాడు', 'హర్', 'సైంధవ్', 'ఆపరేషన్ వాలెంటైన్', 'శ్రీరంగనీతులు' వంటి చిత్రాల్లో నటించిన రుహానీ శర్మకు వాటిలో 'చి.ల.సౌ', హిట్ చిత్రాలు మాత్రమే వాణిజ్యపరంగా మంచి విజయాలు అందించాయి. మిగతా చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయి.

తెలుగుతో పాటు హిందీ చిత్రాల్లో కూడా అవకాశాలు అందిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్న రుహానీ శర్మ, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. కెరీర్ ప్రారంభంలో సాధారణ, సహజమైన పాత్రల్లో కనిపించిన ఆమె, ఇటీవల ఆధునిక ఫోటోషూట్లతో సామాజిక మాధ్యమాల్లోనూ చురుకుగా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటోంది. సినిమాల్లో పెద్ద విజయాల కోసం ఎదురుచూస్తున్న రుహానీ శర్మకు రాబోయే ప్రాజెక్టులు కీలకంగా మారనున్నాయి. సరైన కథ, బలమైన పాత్ర దొరికితే ఆమె మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# పొలాచ్చిలో చిరు మూవీ షూటింగ్



కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కలయికలో ఓ సినిమా రూపొందుతోంది. 'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత వీళ్లిద్దరి నుంచి రానున్న రెండో చిత్రమిది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనుందని తెలిసింది. దాదాపు రెండు వారాలకు పైగా సాగే ఈ షెడ్యూల్‌లో చిరుపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది మాస్ అంశాలతో నిండిన పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సిద్ధమవుతోంది. దీంట్లో చిరంజీవి పాత్ర రెండు కోణాల్లో కనిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# 'మగధీర' సెట్స్‌లో చరణ్ అల్లరి.. ఆసక్తికర విషయం చెప్పిన కాజల్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, నటి కాజల్ అగర్వాల్ జంటగా నటించిన 'మగధీర' చిత్రం తెలుగు సినీ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకుని అనేక రికార్డులు సృష్టించింది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ సమయంలో జరిగిన సరదా సంఘటనలను కాజల్ అగర్వాల్ అభిమానులతో పంచుకున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన కాజల్, 'మగధీర' చిత్రీకరణ రోజుల్లో రామ్ చరణ్ తనను సరదాగా ఆటపట్టించేవాడని గుర్తు చేసుకున్నారు. సినిమాలో గుర్రపు స్వారీ సన్నివేశాలు కీలకంగా ఉండటంతో రామ్ చరణ్ తన సొంత గుర్రం 'బదల్'ను చిత్రీకరణకు తీసుకువచ్చేవాడని తెలిపారు. చిత్రీకరణ విరామ సమయంలో తనను ఆ గుర్రంపై కూర్చోబెట్టి తిప్పేవాడని, అనంతరం అదే గుర్రం పేరును పదేపదే పిలుస్తూ సరదాగా అల్లరి చేసేవాడని కాజల్ వెల్లడించారు. తాను ఎక్కడ కనిపించినా "బదల్... బదల్..." అంటూ గట్టిగా పిలిచి అందరినీ నవ్వించేవాడని చెప్పారు. ఆ రోజుల జ్ఞాపకాలు ఇప్పటికీ తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తాయని, రామ్ చరణ్ చేసిన సరదా చేష్టలు మరచిపోలేనివని కాజల్ పేర్కొన్నారు. 'మగధీర' చిత్రీకరణ సమయంలో ఏర్పడిన అనుబంధం ఇప్పటికీ తన మనసులో నిలిచిపోయిందని తెలిపారు. ఇదిలా ఉండగా, రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'పెద్ది' ప్రచార కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు. భారీ అంచనాల మధ్య రూపొందిన ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సినీ అభిమానులు ఈ సినిమాపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మోడ్రన్ లుక్‌లోనూ మెరిసిన ఐశ్వర్య మీనన్



ఓటీటీ ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తిన ప్రముఖ హాస్య ధారావాహిక 'సేవ్ ది టైగర్స్'ఇప్పుడు మూడో సీజన్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రెండు భాగాలతో విశేష ఆదరణ పొందిన ఈ సిరీస్, ఈసారి మరింత వినోదం, కొత్త కథా మలుపులు, ఊహించని ఫాంటసీ అంశాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. జూన్ 19 నుంచి ప్రముఖ డిజిటల్ వేదికలో ప్రసారం కానున్న ఈ సిరీస్‌కు సంబంధించిన ప్రచార చిత్రాన్ని తాజాగా విడుదల చేయగా, అది సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. ప్రచార చిత్రం ప్రారంభం నుంచే వినోదభరితంగా సాగుతుంది. పెళ్లి తర్వాత తమ జీవితాలు ఎలా మారిపోయాయో ముగ్గురు స్నేహితులు సరదాగా చెప్పుకునే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. కుటుంబ జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సంఘటనలను హాస్యంతో మేళవిస్తూ కథను ముందుకు తీసుకెళ్లిన విధానం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత రెండు సీజన్లలో మాదిరిగానే ఈసారి కూడా భార్యాభర్తల మధ్య జరిగే సరదా సంఘటనలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అయితే ఈ సీజన్‌లో ప్రత్యేకత ఏమిటంటే ఫాంటసీ అంశాల కలయిక. ఒక సందర్భంలో స్వర్గలోకంలోని దేవేంద్రుడి పాత్రలో ప్రముఖ హాస్య నటుడు వెన్నెల కిషోర్ కనిపించడం కథకు కొత్త మలుపును తీసుకువచ్చింది. అతని ప్రవేశం తర్వాత ముగ్గురు స్నేహితుల జీవితాలు పూర్తిగా మారిపోతాయి. సాధారణ జీవితాన్ని గడుపుతున్న వారు ఒక్కసారిగా సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం కథలో ప్రధాన ఆసక్తికర అంశంగా మారింది. ఒకరు ప్రజాప్రతినిధిగా ఎదగగా, మరొకరు ప్రముఖ రచయితగా గుర్తింపు పొందుతారు. ఇంకొకరు భారీ సంస్థకు ప్రధాన కార్యనిర్వాహక అధికారిగా బాధ్యతలు చేపడతారు. ఈ మార్పులు నిజంగానే జరిగాయా? లేక దైవకృపతో వచ్చిన అద్భుత పరిణామాలా? అన్న ప్రశ్నలకు సమాధానంగా కథ సాగనున్నట్లు ప్రచార చిత్రం ద్వారా తెలుస్తోంది. హాస్యంతో పాటు భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, సామాజిక వ్యంగ్యం కూడా ఈసారి కథలో చోటు చేసుకున్నాయి. ప్రధాన పాత్రల్లో నటించిన ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్య కృష్ణ మరోసారి తమ సహజ నటనతో ఆకట్టుకున్నారు. వీరి భార్యల పాత్రల్లో నటించిన పావని గంగిరెడ్డి, జోర్దార్ సుజాత, దేవియాని శర్మలు కూడా కథకు బలంగా నిలిచారు. గత సీజన్లలో వీరి పాత్రలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించగా, ఈసారి మరింత బలమైన పాత్రలతో కనిపించనున్నట్లు తెలుస్తోంది.

# విమల్ థియేటర్‌లో 'స్పిరిట్' సందడి

## ప్రభాస్ రాకతో అభిమానుల్లో ఉత్సాహం!




భారతీయ సినీ రంగంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటైన 'స్పిరిట్' షూటింగ్ హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించింది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రం ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇందులో ప్రభాస్ శక్తివంతమైన పోలీసు అధికారి పాత్రలో కనిపించనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో విజయవంతమైన చిత్రాలకు వేదికగా నిలిచిన ఈ ప్రదేశంలో ఇప్పుడు స్పిరిట్‌కు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రభాస్ ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారనే సమాచారం బయటకు రావడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో థియేటర్ పరిసర ప్రాంతాలకు చేరుకుంటున్నారు. అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో షూటింగ్ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, భావోద్వేగాలు, నేర పరిశోధన అంశాల కలయికతో కథ సాగనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు కనిపించని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా త్రిప్తి దిమ్రి నటిస్తోంది. అలాగే వివేక్ ఒబెరాయ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇతర ముఖ్య పాత్రల్లో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న 'స్పిరిట్' చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రభాస్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com